# మేధావి

## – తమ్మిశెట్టి భుజంగరావు

'టి అండ్ బి' ఫార్మాస్యూటికల్స్ కంపెనీ హెడ్డాఫీసులో ఇంటర్వ్యూ చేస్తున్న ముగ్గురు ఉన్నతాధికారులు సంధించి సూటిగా వదుల్తున్న ప్రశ్నల బాణాలను తన వాడి జవాబులతో చాకచక్యంగా త్రిప్పికొడుతున్నాడు ఫణీంద్ర.

నిజానికి- ఇంతవరకు ఎన్నో ఇంటర్వ్యూలకు ఓపిగ్గా అటెండైన ఫణీంద్ర తన మేధస్సుని నమ్ముకుని ఈ ఇంటర్వ్యూకి అటెండుకాలేదు. తన అదృష్టమెలా వుందోనని చివరి ప్రయత్నంగా వచ్చాడు. ఎందుకంటే- తన తెలివితేటలకే గనుక ఉద్యోగం వచ్చి వుండుంటే ఈపాటికి హాయిగా ఏదో ఒక ఉద్యోగం చేస్తూవుండేవాడు మరి!

ఆ ముగ్గురు అధికారులూ తాము పనిచేస్తున్న కంపెనీకి కావల్సిన నాలుగు 'సూపర్వైజర్' పోస్టుల్లో మూడింటిని ఆల్రెడీ తమ బంధువుల కోసం పంచేసుకున్నారని, ఆ నాల్గో పోస్టు కూడా ఎవరికో అమ్మేసి సొమ్ము చేస్కుని పంచుకోవాలనే ప్లానుతో చాలా పగడ్బందీగా ఇంటర్వ్యూ చేస్తున్నారని తెలియని అభ్యర్థులు- అది పేరున్న మంచి కంపెనీ కావడంతో గంపెడాశతో ఇంటర్వ్యూకి వచ్చారు.

ఆఖరు అభ్యర్థి ఫణీంద్ర! ఫణీంద్రకంటే ముందే ఖరీదైన బట్టల్లో రెండు చేతివేళ్లకు అరడజను ఉంగరాలతో, మెడలో బరువైన బంగారు గొలుసుతో ఇంటర్వ్యూ రూములోకడుగుపెట్టిన అభ్యర్థిని గమనించిన ముగ్గురు అధికారులు అతన్ని సాయంకాలం 'ఫలానాచోట' కలవమని 'గ్రీన్సిగ్నల్' ఇచ్చేసినట్లు తెలియని ఫణీంద్రను జాలిగా చూస్తున్నాడు అక్కడే వున్న ముసలి అటెండరు.

ఏ అభ్యర్థినీ కనీసం పది నిమిషాలు కూడా ఇంటర్వ్యూ చేయని వాళ్లు అప్పటికే ఫణీంద్రను అరగంటపాటు ఇంటర్వ్యూ చేస్తూ అరడజను గ్లాసుల మంచినీళ్లు తాగారు. ఎక్కడా ఫణీంద్ర వాళ్లకు దొరికే ఛాన్సివ్వలేదు సరికదా వాళ్లు వేసే పిచ్చి ప్రశ్నలకు సైతం ఓపిగ్గా సమాధానాలు చెప్తూ వాళ్ల సహనాన్ని తనే పరీక్షిస్తున్నట్టుగా కన్పిస్తున్నాడు.

ఫణీంద్ర ఇచ్చిన సర్టిఫికెట్లున్న ఫైలును నిర్లక్ష్యంగా అందుకున్న వాళ్లు మొదట దాన్ని చూడకూడదనుకుంటూనే యథాలాపంగా చూసి స్టన్నయ్యారు. ఆరోజు చేసిన మొత్తం ఇంటర్వ్యూలో ఎక్కడా జంకనివాళ్లు ఎందుకో ఫణీంద్రను చూసి కలవరపడ్తూ అలర్టయి ఇంటర్వ్యూ మొదలెట్టారు. అవసరం వున్నా లేకపోయినా.. ఒకటేమిటి.. ప్రతి సబ్జక్టులోనూ ప్రశ్నలను గుప్పిస్తున్నారు.

ముగ్గురు అధికారులూ తమ తమ ఒళ్ళో పెట్టుకున్న మూడురకాల 'క్వశ్చన్ బ్యాంకు' పుస్తకాల్లోని క్రిటికల్ ప్రశ్నలను ఎంచుకుని మరీ దాడి చేస్తున్నా కూడా ఫణీంద్ర తొణకలేదు. బెణకలేదు.. తడుముకోకుండా సమాధానాలు చెప్తున్నాడు. ఎక్కడా తెలియదన్నట్టుగా 'సారీ' చెప్పడం లేదు.

ఏ అభ్యర్థినీ కనీసం పది నిమిషాలు కూడా ఇంటర్వ్యూ చేయని వాళ్లు అప్పటికే ఫణీంద్రను అరగంటపాటు ఇంటర్వ్యూ చేస్తూ అరడజను గ్లాసుల మంచినీళ్లు తాగారు. ఎక్కడా ఫణీంద్ర వాళ్లకు దొరికే ఛాన్సివ్వలేదు సరికదా వాళ్లు వేసే పిచ్చి ప్రశ్నలకు సైతం ఓపిగ్గా సమాధానాలు చెప్తూ వాళ్ల సహనాన్ని తనే పరీక్షిస్తున్నట్టుగా కన్పిస్తున్నాడు.

ఇంతకుముందు అభ్యర్థుల్ని బోల్తాకొట్టించినట్లే ఫణీంద్రని కూడా చిక్కు ప్రశ్నలతో, పిచ్చి ప్రశ్నలతో మతి పోగొట్టాలనుకున్న వాళ్లు అతని జవాబులకి తమ మతులే పోగొట్టుకుంటున్నారు. ఇంటర్వ్యూ చేయడమెంత కష్టమో జీవితంలో మొదటిసారిగా తెల్సివచ్చిందేమో మరోసారి మంచినీళ్ల గ్లాసులందుకుని టకటక త్రాగేశారు.

'రిటెన్ టెస్టు'లో అందరికంటే ఎక్కువ మార్కులు వచ్చిన ఫణీంద్రను ఇంటర్వ్యూలో 'ఏ లోపం' చూపకుండా పంపితే బాగుండదనుకున్నారు కాబోలు చివరిగా ఓ పిచ్చి ప్రశ్నతో ఫణీంద్ర ఆటకట్టించి తాము ఈ గండం నుంచి బయటపడాలనుకుని కళ్ళతోనే ఏవో సైగలు చేసుకున్నారు వాళ్లు.

''నువ్వు ఇంటర్వ్యూ కొచ్చేముందు మా ఆఫీసు కాంపౌండ్వాల్ను చూసేవుంటావు. అవునా?'' ఉన్నట్టుండి అడిగాడో బుర్రమీసాల అధికారి దర్పంగా ఫణీంద్ర ముఖకవళికల్ని గమనిస్తూ.

''చూశానండి!'' అంటూనే ఫణీంద్ర అతనెందుకలా అడిగాడోనని జెట్వేగాన్ని మించి ఆలోచనల్లో పడ్డాడు.

''అటు చూడు!'' అంటూ చెయ్యెత్తి అద్దంలోంచి బుర్రమీసాల అధికారి చూపిస్తున్న వైపు చూశాడు ఫణీంద్ర.

''మా ఆఫీసుకు కాస్తదూరంగా 'ఎక్స్వైజడ్' అనే మరో కంపెనీ ఆఫీసు కాంపౌండ్వాల్ వుంది..గమనించావా?''

''గమనించానండి!'' అంటూ నవ్వుతూ క్షణమాగి ''ఈ రెండుగోడల మధ్యదూరం కొలతగాని కావాలాండీ?'' టక్కున అడిగాడు ఫణీంద్ర.

ఫణీంద్ర సడన్గా అన్నమాటలకు కంగారుపడి- ఫణీంద్రగాని అంతకుముందే తనకాలి అంగలతో వాటిమధ్య దూరాన్ని కొలిచేశాడేమోననే అనుమానంతో ''వద్దు!..వద్దు!'' అన్నాడో లావుపాటి అధికారి ఆయాసపడ్తూ.

''ఆ ఎక్స్వైజడ్ కాంపౌండ్వాల్ మీద ఈమధ్యనే సరిగ్గా ఓ ఐదు అడుగుల గాంధీగారి విగ్రహం ప్రతిష్ఠించారు...'' మరో సన్నపాటి అధికారి మాటలు పూర్తిచేయకుండానే ''నాకూ తెల్సండి!'' అన్నాడు ఫణీంద్ర.

వాళ్లు ముగ్గురూ ఎందుకో ముసిముసిగా నవ్వుకున్నారు.

''మా ఆఫీసు కాంపౌండ్వాల్ నేలమట్టం నుండి వాళ్ల ఆఫీసు కాంపౌండ్వాల్ మీదున్న గాంధీగారి విగ్రహం పైకి దూరం ఎంతో చెప్పగలవా?'' అడిగాడు బుర్రమీసాల అధికారి గర్వంగా మీసాల్ని

మెలేస్తూ.

''యస్సర్!..ఐవిల్ ట్రై ఆల్ మై బెస్ట్!..'' అంటూ ఆలోచన్లో పడ్డాడు ఫణీంద్ర. వాళ్ల దృష్టిలో అది పనికి మాలిన చెత్తప్రశ్న కాని ఫణీంద్ర దృష్టిలోమాత్రం 'ఐక్యూ'కు చెందిందేమో తన కంప్యూటర్ బ్రెన్‌తో కాలిక్యులేటర్ కన్నా వేగంగా లెక్కలు కడ్తున్నాడు. అరనిమిషం అయింది. అక్కడ పిన్‌డ్రాప్డ్ సైలెన్సు! వాళ్ల ముఖాల్లో అప్పుడే విజయగర్వం తొణికిసలాడుతోంది. ఈ దెబ్బతో ఫణీంద్ర పని ఇంతే సంగతులనుకుంటూ ఆ గదిలోంచి బయట పడటానికి సంసిద్ధులవుతున్నారు.

నిమిషం అయింది. వాళ్లు ముగ్గురూ విజయ దర వ్యంగ్య ప్రశ్న.

''మా చెవుల్లోనే పువ్వులెట్టాలని చూస్తున్నావా?'' లావుపాటి అధికారి ఘీంకరింపు.

''లేదండి!.. దాదాపుగా కొలత అంతే వుంటుందండి!.. కావాలనుకుంటే కొలిపించి మరీ చూస్కోండి!'' ఆత్మవిశ్వాసంతో అన్నాడు ఫణీంద్ర ఏదో ఆలోచిస్తూ.

''నువ్వు చెప్పింది రాంగయితే?'' అడిగాడు బుర్ర మీసాల అధికారి ఛాలెంజిగా.

''తలదించుకుని ఇంటర్‌వ్యూ హాలు నుండి బయటకుపోతాను!''

తను చెప్పింది కరెక్టయితే మీరేం చేస్తారని అడగ ఉద్యోగం రాదనే నిర్ణయంతో బయటకు పోవడానికి ఫణీంద్ర ఆ ఆఫీసు కాంపౌండ్‌వాల్‌ను సమీపించాడు.

ఎప్పుడూ లేంది ఆరోజు జరిగిన మొత్తం ఇంటర్‌వ్యూని ఎవరికీ తెలియకుండా ఆ రూములో అంతకు ముందే ఏర్పాటు చేయించిన సీక్రెట్ వీడియో కెమేరా సహాయంతో తన పర్సనల్ ఛాంబర్ నుండి తిలకిస్తున్న ఆ కంపెనీ ఛైర్మన్ కమ్ యం.డి తమ ఆఫీసు కాంపౌండ్‌వాల్ దాటబోతున్న ఫణీంద్రను తన వద్దకు సగౌరవంగా తీసుకురమ్మని ఇద్దరు వ్యక్తుల్ని పంపించారు.

ఛైర్మన్‌గారి పిలుపుతో ఆశ్చర్యంగా వెళ్లిన ఫణీంద్ర



హాసంతో సీట్లలోనుండి లేవబోయారు. అప్పుడు... సరిగ్గా ఆ క్షణంలో.. ఫణీంద్ర తలెత్తి వాళ్లను సూటిగా చూస్తూ–

''నూట డబ్బై అడుగుల ఎనిమిది అంగుళాలు'' చెప్పాడు నవ్వుతూ. ఆ ముగ్గురూ ఆరంగుళాలు తమ సీట్లలోనుండి ఎగిరి కూలబడ్డారు. ఫణీంద్రను తమ పిచ్చిప్రశ్నతో రెచ్చగొట్టాలనుకున్న వాళ్లు అతని జవాబుకు తామే రెచ్చిపోయారు.

''గాల్లో రాయి విసిరావా?'' బుర్రమీసాల అధికారి సూటిప్రశ్న.

''నోటికొచ్చేసింది చెప్పేశావా?'' సన్నపాటి అధికారి లేదు కాబట్టి అతని పని పట్టొచ్చని అప్పటికప్పుడు ముసలి అటెండర్ని పిలిచి ఏం చెయ్యాలో చెప్పారు.

ముసలి అటెండరు ఫణీంద్రను ఆశ్చర్యంగా చూస్తూ ఇంటర్‌వ్యూ అధికారుల్ని జాలిగా చూస్తూ నిమిషాల్లో వాళ్లు చెప్పిన పని చేసుకొచ్చేశాడు.

రెండు టేపుల్ని అతికించి మరీ కొలిపించారు జాగ్రత్తగా. సరిగ్గా ఫణీంద్ర చెప్పినట్లే నూట డబ్బై అడుగుల ఎనిమిది అంగుళాలు దూరం వుండడంతో వాళ్లకు చమటలు పట్టేశాయి.

అతనంత ఖచ్చితంగా ఎలా చెప్పగలిగాడో అర్థంగాక వాళ్లు జుట్టు పీక్కుంటుంటే– తనకెలాగూ ఈ ఆయన ముందు వినయంగా చేతులు కట్టుకుని నిల్చున్నాడు.

''టేక్ యువర్ సీట్ మిస్టర్ ఫణీంద్ర!'' అంటూ తనకెదురుగా వున్న కుర్చీ చూపించారు. అయినా ఫణీంద్ర కూర్చోలేదు. అతనికంతా అయోమయంగాను, ఆశ్చర్యంగాను వుంది. ఫణీంద్ర చేతిలోని ఫైలడిగి తీసుకున్నారు ఛైర్మన్‌గారు.

ఫైల్లోని సర్టిఫికెట్లను ఛైర్మన్‌గారు పరిశీలిస్తుంటే, ఛైర్మన్‌గారి వెనుక గోడమీదున్న ఫోటోలో వున్న వాక్యాల మీద ఫణీంద్ర దృష్టిపడింది. 'మనీ మేక్స్ మెనీ థింగ్స్– బట్ ఇంటెలిజెన్స్ మేక్స్ ఆల్ థింగ్స్'

## కృష్ణ కూతురు మళయాల చిత్రం




సూపర్‌స్టార్ కృష్ణ కూతురు మంజుల మళయాళ చిత్రంలో నటిస్తోం దండీ తొలి సారిగా! అదీ సీక్రెట్‌గా. 'షో' అనే చిత్రం షూటింగ్ సీక్రెట్‌గా, ఫాస్ట్‌గా తీసేస్తున్నారు. మంజుల్ని హీరోయిన్‌గా ఒప్పుకోమని ఇక్కడి తెలుగు ప్రజలు అనడంతో కృష్ణ అక్కడ సీక్రెట్‌గా షూట్ చేయిస్తున్నాడు. చూశారా, సినిమా తారల తిప్పలు.

## తారకరాముడి సినీరంగప్రవేశం?

అన్నదమ్ములన్నాక పడకపోవటం సహజమేగా. అందుకేనేమో హరికృష్ణ, కొడుకు నందమూరి తారక రామారావుని ఫీల్డ్‌లోకి తీసుకువద్దామని అతనుకుంటుంటే బాలకృష్ణ ససేమిరా వద్దని వారిస్తున్నాడట. 'రామకృష్ణ హార్టీ కల్చర్' ద్వారా తన కొడుకును పరిచయం చెయ్యాలని అతను అనుకుంటున్నప్పటికీ బాలకృష్ణ అడ్డు చెప్పడం వలన ఆగిపోతున్నాడట. తమ్ముడి అండదండలు లేకున్నా ఎన్.టి.ఆర్. పోలికలతో ఉన్న తారకరాముడ్ని సినీహీరో చేసి తీరుతానని చెప్తున్నాడండీ హరికృష్ణ. ఓ..కే.. అలాగే కానీండి! మేం కాదన్నామా!

- విరాజి




అన్న ఆ వాక్యాల్ని చదివిన ఫణీంద్ర ఎందుకో హాయిగా ఊపిరి పీల్చుకుని రిలాక్సయ్యాడు.

"పోస్టుగ్రాడ్యుయేషన్లో గోల్డుమెడలిస్టువి.. పైగా ఎన్నో ఎడిషనల్ క్వాలిఫికేషన్లున్నాయి.. ఈ చిన్న ఉద్యోగానికెలా వచ్చావు?" ఫైల్లోంచి తలెత్తకుండానే గంభీరంగా ఫణీంద్రను అడిగారు.

ఫణీంద్ర ఓ పిచ్చిచూపు చూశాడు. మరో వెర్రి నవ్వు నవ్వాడు తప్ప సమాధానం చెప్పలేదు. మౌనంగా వున్నాడు. ఛైర్మన్‌గారు తలెత్తి పరీక్షగా ఫణీంద్రను చూస్తుంటే చదివి వుండేవారు అతని పిచ్చిచూపులోని నిరుద్యోగుల నిట్టూర్పుల పర్వం, జాగ్రత్తగా చూస్తే గమనించి వుండేవారు ఆ వెర్రి నవ్వులోని మధ్యతరగతి మందహాసాల మెరుపులు.

"సర్లే!.. మా ఆఫీసు కాంపౌండ్‌వాల్ నేలమట్టం నుండి ఎక్స్‌వైజడ్ కంపెనీ ఆఫీసు కాంపౌడ్‌వాల్ పైన వున్న గాంధీగారి విగ్రహం పైకి దూరం నువ్వెలా చెప్పావో తెలియక నిన్ను ఇంటర్వ్యూ చేసిన అధికారులు ఇప్పటికీ జుట్టు పీక్కుంటున్నారు. అటు చూడు!" అంటూ ప్రక్కనే వున్న టి.వి స్క్రీనువైపు చూపిస్తూ మళ్లీ వెంటనే "అదే పరిస్థితి నాకు కలగజేయవనుకుంటాను?" సాలోచనగా అడిగారు ఛైర్మన్‌గారు జోక్ చేస్తున్నట్లుగా నవ్వుతూ.

"మీ ఆఫీసు కాంపౌండ్‌వాల్‌ను జేర్చి ఓ పెద్ద రోడ్డు, ఎక్స్‌వైజడ్ కంపెనీ ఆఫీసు వాల్‌ను జేర్చి మరో చిన్నరోడ్డు, ఈ రెండు రోడ్లమధ్యే ప్లాటు- ఒకే లెవెల్లో వున్నాయి!" క్షణం ఆగాడు ఫణీంద్ర ఛైర్మన్ గార్ని చూస్తూ.

"ఉంటే?"

"మీ ప్రహరీగోడ నానుకున్న రోడ్డు వెడల్పు నలభై అడుగులనీ, అటు ఇటు ఆర్.యమ్.బి స్థలం- ఆరు ప్లస్ ఆరు పన్నెండడుగులనీ, మున్సిపాలిటీ స్థలం అటు ఇటు నాలుగు ప్లస్ నాలుగు- ఎనిమిదడుగులనీ- టోటల్‌గా ఈరోడ్డు అరవై అడుగులనీ ఎంతోమందికి తెల్సాండి. మొన్నటి 'ఎన్‌క్రోచ్‌మెంట్ల కూల్చివేత' పుణ్యమాని... అలాగే ఎక్స్‌వైజడ్ ఆఫీసు గోడనానుకుని వున్న రోడ్డు వెడల్పు మొత్తం మార్జిన్లతో కలుపుకుని నలభై అడుగులని చాలామందికి తెల్సు. ఇకపోతే ఈరెండు రోడ్లమధ్యే ప్లాటు వుంది చూశారూ? ఆ స్థలం కొలత కావాలి సార్!"

"ఆ కొలత నీకెలా తెల్సు?" ఆత్రుతగా అడిగారు ఛైర్మన్‌గారు.

"పేపర్లో మీర్చిన 'ఉద్యోగ ప్రకటన' ప్రక్కనే 'స్థలం అమ్మబడును' అని ఆ స్థలం గురించిన ప్రకటన వుంటే యథాలాపంగా చూసిన నాకు స్థలం కొలతలు గుర్తుండిపోయాయి. ఎందుకంటే- దీర్ఘచతురస్రాకారంలో వున్న ఆ స్థలాన్ని అలాగేగాని. లేక ఎక్స్‌వైజడ్ రోడ్డుకు జేర్చి సగం, మీ ఆఫీసురోడ్డుకు జేర్చి సగం 'ముప్పై ఐదు ఇంటూ ముప్పై ఐదు' అడుగులుగా రెండు చతురస్రాకారాల ప్లాట్లుగా అమ్మాలనుకున్నట్లు ఆ స్థలం యజమాని ప్రకటనలో తెల్పాడు. ఇప్పుడు ఆ స్థలం మొత్తం పొడవు డబ్భై అడుగులు కనుక ఈ రెంటి ప్రహరీగోడల మధ్యదూరం టోటల్‌గా నూట డబ్భై అడుగులు..."

"ఆ దూరం కొలత తెల్సినంతమాత్రాన మా కాంపౌండ్‌వాల్ నేలమట్టం నుండి వాళ్ల గోడమీది గాంధీగారి విగ్రహం పైకి దూరం ఎలా తెలుస్తుంది?" ఆసక్తిగా అడిగారు ఛైర్మన్‌గారు.

"విచిత్రమేమిటంటే అనాదిగా వాళ్ల గోడకు సమాంతరంగా జేర్చి పబ్లిసిటీ కోసం సినిమా హీరోల కటౌట్లు ఏర్పాటుచేయడం జరుగుతోంది. ఆ విషయం మీకు తెలియంది కాదు! సరిగ్గా ఆ కటౌట్ గోడ ఎత్తులో వుంది. ఆ కటౌట్లు పది అడుగుల పొడవులో తయారుచేస్తారని ఎప్పుడో పేపర్లో చదివినట్లు గుర్తు! ఇకపోతే విగ్రహం పొడవు 'ఐదు అడుగులు' అని ఇంటర్ వ్యూ చేసిన ఆఫీసర్లే చెప్పేశారు. అంటే ఎక్స్‌వైజడ్ కాంపౌండ్‌వాల్ మట్టం నుండి విగ్రహం పైకి దూరం మొత్తం పదిహేను అడుగులు.. ఇప్పుడు త్రిభుజంలోని రెండు కొలతలు తెలిస్తే మూడోదాని కొలత పైథాగరస్ సిద్ధాంతం ప్రకారం..."

"ఇక చెప్పొద్దు! అర్థమైంది!" ఫణీంద్ర తెలివితేటలు, కామన్‌సెన్సు, ఐక్యూ చూసి అబ్బురపడ్తూ అన్నారు ఛైర్మన్‌గారు-

"రి యల్లీ యు ఆర్ సో జీనియస్ మిస్టర్ ఫణీంద్ర!" అంటూ క్షణమాగి "బట్..యు ఆర్ నాట్ వర్దీ ఆఫ్ దిస్ పోస్టు!" అన్నారు మళ్ళీ వెంటనే.

ఫణీంద్ర ముఖంలో రంగులు మారడం గమనించిన ఛైర్మన్‌గారు "నీలాంటి మేధావిని ఈ ఉద్యోగంలో తీస్కుని అవమానపర్చదల్చుకోలేదు. అందుకని.. ఈ ఉద్యోగంలోకి నిన్ను తీసుకోవడం లేదు. అలాగని.. నీలాంటి మేధావిని వదులుకోనూ లేను" అంటూ క్షణమాగి "మా కంపెనీ అసిస్టెంటు జనరల్ మేనేజరుగా ఈరోజే నిన్ను అపాయింట్ చేస్తున్నాను. ఇదిగో అపాయింట్‌మెంట్ ఆర్డరు!" అంటూ చేతికిచ్చారు అంతకుముందే టైపు చేసి వుంచిన ఆర్డరు పేపర్ని.

తనను అదృష్టదేవత కనికరించిందో లేక తన మేధస్సు ఉద్యోగం సంపాదించి పెట్టిందో తెలియక తికమకపడ్తూ కృతజ్ఞత నిండిన కళ్ళతో 'థాంక్స్' చెప్తూ ఆర్డరు అందుకున్నాడు ఫణీంద్ర.

★